## యోగ గురూజీని ఘనంగా సన్మానించిన శిష్యులు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 02 :** మండలంలోని ముత్యం పేట గ్రామానికి చెందిన యోగా గురూజీ చిట్యాల బాలయ్య 105 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన శిష్యులు ఘనంగా సన్మానించారు. వారితో పాటుగా చిట్టా పూర్ గ్రామంలో గోశాల నిర్వహిస్తున్న యోగ గురువు బైరి గంగాధర్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో మండలోజి విజయ్ కుమార్ సామల్ల విష్ణు, సుద్దాల చిన్న భూమ సాహెబ్, ఉప్పులపు వెంకటేశ్వర్లు, డాక్టర్ పల్లికొండ శ్రీనివాస్, గుగ్గిళ్ళ చిన్న నర్సాగౌడ్, లసెట్టి శంకర్, గుర్రపు రాజా గౌడ్, నూనె ప్రవీణ్, పడిగల రమేష్, పటియాల మురళీధర్, చిట్యాల రాజేష్, సామల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంధం రాజేశం ను ఘనంగా సన్మానించిన స్నేహ యూత్ సభ్యులు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 02:** గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా గంధం రాజేశం ఎన్నికైన సందర్భంగా గురువారం మండలంలోని మొగిలిపేట గ్రామంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. తన ఎన్నికకు సహకరించిన టీ పీసీసీ డేలిగెడ్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు సన్నిహితులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో కోతులను పట్టే కార్యక్రమం షురూ





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 02 :** మండలంలోని గొల్లపల్లి లో కోతుల బెడద నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామంలోని పలు కుల సంఘాల నాయకులు ముందుకు వచ్చారు. కోతులను పట్టించే ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. కోతులు పట్టే వారు గ్రామంలో పలు ప్రాంతాలలో బోను లను ఏర్పాటు చేసి కోతులు పట్టే ప్రక్రియ ప్రారంభించారు. కోతుల మూలంగా ఇళ్లలో పిల్లలు మహిళలు వృద్ధులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోతుల బెడద నివారణకు గ్రామంలోని పలు కుల సంఘాల నాయకులు సమావేశమై కోతులను పట్టి దూరంగా విడిచి పెట్టాలని అందుకు అయ్యే ఖర్చును ఇంటి యజమానుల సహకారంతో కోతుల బెడద తప్పించాలని నిర్ణయించి కోతులను పట్టే వారిని రప్పించి కోతులను పట్టించే ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజలకు ఇక నుండి కోతుల బెడద తప్పుతుందా చూడాలి.

## టా ప్రా అసోసియేషన్ వారి నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 02 :** జమ్మికుంట( ఎస్ టీ ఓ ) శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎస్ టి ఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ కుతాడి ప్రభాకర్ చేతుల మీదుగా తెలంగాణ ఆల్ పెన్షనర్స ఆండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ (టా ప్ర ) డైరీ క్యాలెండర్ లను ఆవిష్కరించారు .ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ టా ప్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆర్టీసీ మరియు సింగరేణి కార్మికుల కొరకు పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ అని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఎన్పీఎస్ విధానాన్ని రద్దు చేయాలని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తాను మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు అమలు చేయకపోవడం సరియైన విధానం కాదని వెంటనే అమలు చేస్తూ పెండింగ్ లోనున్న నాలుగు డీఏ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఆర్టీసీ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .కార్యక్రమములో జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య గౌరవాధ్యక్షులు శీలం మల్లేశం హుజురాబాద్ శాఖ ట్రెజరరీ మండల వీరస్వామి నాయకులు మారేపల్లి మొగిలయ్య, ముక్క ఐలయ్య, మేక మల్ల సుధాకర్, శీలం సారా భద్ర స్వామి, ఎండి హసన్, శీలం దేవదాసు, ఖాజా మొయినుద్దీన్ బొల్లి సమ్మయ్య కడారి విజయలక్ష్మి ఎం శ్రీధర్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఆలేరు మండల నూతన పద్మశాలి కమిటీ ఎన్నిక



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 2:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామ కేబీఆర్ గార్డెన్ లో పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం ఆలేరు మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి అధ్యక్షులు తిరందాస్ ధనుంజయ అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సామల సత్యనారాయణ ఉపాధ్యక్షులు గా అమృతం నరసింహులు చింతకింది బలరాం గుండు బిక్షపతి ప్రధాన కార్యదర్శిగా అంకం రాజు కోశాధికారిగా అంకం మల్లేశం కార్యదర్శులు గా ఎలగందుల రామబుషి కుర్రి మార్కండేయ ప్రచార కార్యదర్శిగా ఎలగందుల సిద్దులు కార్యవర్గ సభ్యులుగా బేతి నరేందర్ రచ్చ ఆంజనేయులు చింతకింది నరసింహులు మదూరి యాదగిరి మదూరు పుండరీకం ఎలగందుల రాజు గౌరవ సలహాదారులు గా దాసి శంకర్ కటకం వెంకటేష్ సీసా శ్రీహరి ఎలగందుల లక్ష్మీనరసయ్య నోముల వాసుదేవ్ రచ్చ రాంనర్సయ్య ఎన్నికయ్యారు.

## వైభవంగా బీచరాజ్ పల్లి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం పంచమ వార్షికోత్సవం

ప్రత్యేక పూజలు చేసిన జిల్లా గ్రంథాలయంలో సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మంజుల దంపతులు

ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్





**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 02:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచరాజు పల్లి గ్రామం లో పచ్చని ప్రకృతి లో ఎత్తయిన కొండ పై భక్తుల కోరికలు తీరుస్తూ అలరారుచున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన జరిగి 5 వసంతాలు పూర్తయిన సందర్భంగా అర్చకులు చిత్త శ్రీకాంత్ శర్మ, ఆలయ నిర్వాహకులు మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మంజుల దంపతుల చేత ప్రత్యేక పూజలు జరిపించారు, అత్యంత వైభవంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలో భాగంగా హనుమాన్ మాల ధారణ స్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తి, శ్రద్ధలతో జరిగింది.కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు,హనుమాన్ మాలా ధారణ స్వాములు ,ప్రముఖ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుత్ రావు, మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు గుగులోత్ వెంకన్న బిఆర్ఎస్ నాయకులు తేజావత్ రవీందర్ గంధసిరి కృష్ణ,మున్సిపల్ చైర్మన్ సింధూర మండల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## బ్రహ్మ భగవానుడి అడుగుజాడలను ప్రజలు అనుసరించాలి





శ్రీ ప్రణవ పీఠ వ్యవస్థాపకులు అభినవ శుఖ ప్రవచన నిధి భాగవత కళ్యాణ కృష్ణ బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 02 :** బ్రహ్మ భగవానుడి అడుగు జాడలను అనుసరించి ప్రజలు పరమహంస సూచించిన మార్గాన్ని అనుసరించడం ద్వారా పరిపూర్ణతను పొందవచ్చునని శ్రీ ప్రణవ పీఠ వ్యవస్థాపకులు అభినవ శుఖ ప్రవచన నిధి భాగవత కళ్యాణ కృష్ణ బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ వివరించారు. ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లిలోని గీతా మందిరంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహంలో ప్రవచించారు. ఈ యుగంలో పురుషులకు ఈ స్వీయ - సాక్షాత్కార పద్ధతిని చైతన్య భగవానుడు కూడా ఆమోదించాడని ముందుగా భగవంతుడైన శ్రీకృష్ణుని వ్యక్తిత్వాన్ని పూర్తిగా విశ్వసించాలని ఊహాజనిత తత్వశాస్త్రం ద్వారా ఆయనను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా, శ్రీమద్ భగవద్గీత నుండి మద్ - గ్రంథం నుండి అతని గురించి వినడానికి ఇష్టపడాలన్నారు. భాగవత ఉపన్యాసాలను ఒక వ్యక్తి భాగవతం నుండి వినాలని,వృత్తిపరమైన వ్యక్తి నుండి లేదా కర్మ జ్ఞాని లేదా యోగి నుండి అదే శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ఉన్న రహస్యం త్యజించిన జీవిత క్రమంలో ఒకరు ఉండవలసిన అవసరం లేదన్నారు. ప్రతి మనిషి ప్రస్తుత జీవిత స్థితిలో ఉండగలడు కాని భగవంతుని యొక్క నమ్మకమైన భక్తుని సహవాసాన్ని శోధించాలన్నారు. విశ్వాసం మరియు నిశ్చయతతో భగవంతుని యొక్క అతీంద్రియ సందేశాన్ని వినాలన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి బ్రహ్మ శ్రీ రఘురాం శర్మ తీర్థప్రసాదాలను వితరణ చేయగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అల్పాహారం మధ్యాహ్నం రాత్రి రెండు పూటలా భోజన వసతి ఏర్పాట్లు చేశారు . ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట సత్సంగ సదనం, రాచర్ల గొల్లపెల్లి శ్రీ గీతా మందిరం అధ్యక్షులు శ్రీ బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, బ్రహ్మశ్రీ రఘురాం శర్మ పంతులు, రామ్ రెడ్డి కల్వకుంట్ల గోపాల్ రావు చేపూరి రాజేశం గుప్తా, అల్లాడి ప్రేమ్ కుమార్ గుప్తా బొందుగుల మార్కండేయ గుప్తా, బండ సతీష్, రాము గుప్తా, అనంతరెడ్డి కిషన్ రెడ్డి, లక్ష్మమ్మ పద్మక్క పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డి పేట లో వరి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి జొన్నల వాడి భాగ్యలక్ష్మి



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 02**

హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట లో జిల్లా వ్యవసాయ అధికారి జొన్నలు వాడి భాగ్యలక్ష్మి పంటలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలను తెలియజేశారు. వరిలో సమగ్ర ఎరువుల వాడకంలో కాంప్లెక్స్ ఎరువులు అయిన 20:20:0:13 లాంటి ఎరువులను వాడకూడదని దీనిలో 13 శాతం గంధకం వలన పంటపై సల్ఫైడ్ ఇంజురీ ప్రభావంతో దెబ్బతినడం జరుగుతుందని, రైతులు అధిక ధర వుందని పొటాష్ ను వాడడం తగ్గించారని నాటు వేసిన 30 రోజుల లోపు పొటాష్ వేయాలని తెలియజేశారు. ఒకే వరి పంట పండించే పొలాల్లో రైతులు ప్రతి యాసంగిలో జింక్ సల్ఫేట్ ని ఎకరానికి 20 కిలోలు ప్రధాన మడిలో ఆఖరి దమ్ములో తప్పక వేయాలన్నారు. నాటు వేసే ముందు నారు ఆకు కొనలు కత్తిరించి నాటలన్నారు. పంటల నమోదు ప్రక్రియ లో ఏఈఓ లు క్షేత్ర సందర్శన చేసినప్పుడు రైతులు సాగు చేసిన పంటలను సర్వే నెంబర్ల వారీగా వివరాలు తెలియజేయాలన్నారు. దీని ఆధారంగానే కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చాడ భూంరెడ్డివ్యవసాయ విస్తరణాధికారి పొద్దుటూరి సతీష్, రైతులు మూల చంద్రశేకర్ రెడ్డి, వంగల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.


# కట్టా నర్సింహారెడ్డి వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 02:** సీపీఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ నేత టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా నర్సింహారెడ్డి 36 వ వర్ధంతి సభను జనవరి 5 న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శులు బేజాడి కుమార్ ఇక్కిరి సహదేవ్ లు తెలిపారు. వర్ధంతి సభ పోస్టర్లను ఆలేరు సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయ ఆవరణలో గురువారం ఆవిష్కరిస్తూ మాట్లాడుతూ పీడిత ప్రజల ప్రియతమ నాయకుడిగా కట్టా నరసింహారెడ్డి నిరంతరం ప్రజల జీవితాల మార్పు కోసం దోపిడీ లేని సమాజం కోసం పోరాడి తమ జీవితాన్ని అర్పించారని కొనియాడారు. ప్రజల సమస్యల కోసం పోరాడుతూ గ్రామ సర్పంచిగా రెండు సార్లు ఎన్నికయ్యారని కేవలం టంగుటూరు గ్రామానికే పరిమితం కాకుండా ఎంఎల్ పార్టీ నాయకుడిగా ప్రజా నాయకుడిగా ఆలేరు జనగామ ప్రాంతాల్లో ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంధ్య సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జేవి చలపతి రావు గోవర్ధన్ తదితర నాయకులు వక్తలుగా



హాజరవుతున్న ఈ భారీ బహిరంగ సభకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిరబోయిన రాజయ్య కార్యదర్శి కల్లెపు అడివయ్య చిరబోయిన కొమురయ్య పిడిఎస్యూ నాయకులు రాచకొండ ఉదయ్ పివైఎల్ డివిజన్ అధ్యక్షుడు పాకాల నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 02:** తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం గురువారం ఉదయం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ కుటుంబ సమేతంగా సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డు ప్రసాదాన్ని అందజేశారు .ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.


## ఆలేరు సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఏపీ బర్దన్ వర్ధంతి





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 02:** భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు ఏపీ బర్దన్ 9వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శిగా అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు పోరాటాలు నడిపిన చరిత్ర ఏపీ బర్దన్ దని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తట్టు ఆంజనేయులు పల్లె శీను కుమార్ జాంగిర్ బి సర్వర్ భవాని లక్ష్మి తత్తర్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ప్రతాపరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన షణ్ముఖ వెలుగు విలేఖరి జంగిటి నరేష్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 02 :** జనగామ జిల్లా అధ్యక్షులు జనగామ నియోజక వర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్, అనంతరం నరేష్ మాట్లాడుతూ జనగామ చేర్యాల ప్రాంత ప్రజలకు గతంలో ఎమ్మెల్యేగా ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జి గా జిల్లా అధ్యక్షుడిగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల శ్రేయస్సు కోసం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలో కొనసాగాలని కోరుకుంటూ మాలాంటి యువతకు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తున్న ప్రతాపరెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని జంగిటి నరేష్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు

## పిఆర్టియు క్యాలండర్ ను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి

పాల్గొన్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, జనవరి 02:** మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల జరిగిన సమావేశంలో పిఆర్టి యు ఎస్ 2025 మరిపెడ మండల క్యాలెండర్ ను పిఆర్టి యు ఎస్ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టీయూ రాజీలేని పోరాటం చేస్తుందని, ఎల్ల వేళలా ఉపాధ్యాయుల హక్కుల కోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్, రామ్మోహన్,లింగన్న,సునిల్, యాకయ్య, దత్త ప్రసాద్ ,సరోజ, కరుణాకర్ ,వెంకన్న ,వెంకటయ్య, యాదగిరి, రవి, రజిత, జహెదాబేగం, నామా, శ్రీశైలం,మంగిలాల్,శౌరి, శ్రీను,భీమా,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదుగురికి జరిమానా

ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష- పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 02 :** పెబ్బేరు మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో ఇద్దరికి జైలు శిక్ష విధించారు . మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న ఏడుగురు వ్యక్తులను పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి వనపర్తి కోర్టులో హాజరు పరచగా వనపర్తి జడ్జి ఇద్దరికీ రెండు రోజులు జైలు శిక్ష విధించి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జరిమానా విధించారు.ట్రాఫిక్ రూల్స్ కు విరుద్ధంగా తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

## స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకోనున్న పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 02** అందరం మొక్కలు పెంచుదాం అందరికీ ఆరోగ్యం పంచుదాం అనే నినాదంతో ఎల్లారెడ్డి పేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త దుంపెన రమేష్ చేసిన విశిష్ట కృషి ఫలితంగా హైదరాబాదులో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం ను ఈ నెల 11 న అందుకోనున్నారు. అవార్డు పురస్కారం అందుకోనున్న సందర్భంగా దుంపెన రమేష్ మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా తాను స్వయంగా మొక్కలు పంపిణీ చేస్తున్నానని ఇప్పటికీ దాదాపుగా 80 వేల మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి సంవత్సరం వివిధ రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొక్కల పంపిణీ తో పర్యావరణ పరిరక్షణకు కొంతలో కొంత మేలు జరుగుతుందన్న భావన నాకెంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా భవిష్యత్తు తరాల కోసం అందరూ ఇంటింటికి మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణ చేయాలని భవిష్యత్తు తరాల కోసం ఆదర్శంగా నిలవాలని రమేష్ కోరారు. పదొవ అవార్డు అందుకోబోతున్న మొక్కల ప్రేమికుడు సామాజిక కార్యకర్త దుంపెన రమేష్ ను పలువురు అభినందించారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన- ఎంవీఐ వాసు దేవా రావు





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 02:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పెబ్బేరు ఎంవీఐ (మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్) కార్యాలయంలో ఎంవీఐ వాసుదేవ రావు కార్యాలయానికి వచ్చిన వివిధ రకాల వినియోగదారులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. పెబ్బేరు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాల నివారణపై సైన్స్ ప్రదర్శన నిర్వహించగా విద్యార్థులు తమ దైన శైలిలో ప్రదర్శనలు చేసి వాటిని ఆంగ్లంలో క్షుణ్ణంగా వివరించి అక్కడికి వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్టీఏ కార్యాలయ సిబ్బంది వెంకటేష్,నరేష్,ఉమా రాణి, ఆదర్శ పాఠశాల పీడీ కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య





**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 02 :** ఉప్పల్ నియోజకవర్గ మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిఆర్ ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి పలు విషయాలు చర్చించారు
ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట మున్సిపల్ నిధులతో వైకుంఠ ధామం అభివృద్ధి





శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 02 :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వైకుంఠధామానికి యాభై లక్షల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు కమిషనర్ ఎండీ ఆయాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాలక వర్గం ఏర్పడినప్పటి నుండి సిసి రోడ్లు డ్రైనేజీలు మురికి కాలువలు శ్మశాన వాటికలు అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని వారు తెలిపారు.. అంతే కాకుండా ప్రతి వార్డులో తమ తమ కౌన్సిలర్ లు అందరూ నాడు- నేడు అనే విధంగా ప్రతి ఒక్కరూ తమ వార్డుల అభివృద్ధికి ఎంతగానో కృషీ చేశారని వారు తెలిపారు..అనాథ శవాలు గాని,సొంత ఇల్లు లేని వారు గాని, వారి కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు ఇక్కడే అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అదే విధంగా ప్రైవేటు పరమైన ఈ స్మశాన వాటిక ను మున్సిపల్ వారికి అప్పగించిన డాక్టర్ రాజేశ్వరయ్య ను, చందా విశ్వనాథం లను, ఇందులో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ స్థానిక కౌన్సిలర్ భోగం సుగుణ కౌన్సిలర్ లు దయ్యాల శ్రీనివాస్ గాజుల భాస్కర్ బచ్చు శివశంకర్,దిడ్డి రాము బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నత శిఖరాలకు ప్రాథమిక విద్యనే నాంది-ఎంఇఓ దామోదర్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 02:** విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ప్రాథమిక విద్యనే నాంది అని మల్లాపూర్ ఎంఇఓ దామోదర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలం లోని మొగిలిపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున ఉపాధ్యాయుల సమిష్టి సహకారంతో ఏర్పాటు చేసిన స్టూడెంట్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుండే తమ లక్ష్యాలను ఏర్పరుచుకునివాటికి అనుగుణంగా చదువుతూ ఉన్నత స్థాయిలోకి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ దామోదర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్, విడిసి చైర్మన్ మహబూబ్ ఖాన్ దేవాలయ కమిటీ చైర్మన్ ఎదులాపూర్ నరేష్, ఉపాధ్యాయులు కృష్ణవేణి బబ్బూరి రాజేందర్, సుమిత్ర దేవి స్రవంతి లు పాల్గొన్నారు.

## పేద ఆటో డ్రైవర్ షేక్ చాంద్ పాషా కు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎంపీ ఈటెల రాజేందర్



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 02 :** కుత్బుల్లాపూర్ 131 వ డివిజన్ లో బిఎంఎస్ ఆటో యూనియన్ జై శ్రీరామ్ ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులు షేక్ చాంద్ పాషా గత కొద్ది రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారని గ్రహించిన మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ గిరి వర్ధన్ రెడ్డి మేడ్చల్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు కట్టా కుమార్ ఈ విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వెంటనే స్పందించి షేక్ చాంద్ పాషా కు రెండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com